

మాట్లాడుతున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

## ఎన్నికల సిబ్బంది వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 14 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్ ఐసీ కార్యాలయాన్ని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అవసరమయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను ఆయా శాఖల నుంచి సేకరించి ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా పోర్టల్‌లో నమోదు చేయాలని ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, ఇన్‌చార్జి శ్రీకాంత్‌లను ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను సేకరించి నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రెబ్బెన, ఫిబ్రవరి 14: బెల్లంపల్లి ఏరియాలో కైరిగూడ ఓసీపీలో బుధవారం గేట్ సమావేశం నిర్వహించారు. ఈనెల 16న సమ్మెలో పాల్గొన్నాలని ఏఐటీయూసీకాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు రాయల నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి చెల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి సాగర్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. 22 జీవో గెజిట్ చేయాలని, కోల్ ఇండియా వేతనాలు ఇవ్వాలని సెప్టెంబర్ నెలలో 22న సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు, హై పవర్ పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ గేట్ సమావేశంలో నాయకులు ఆవుల రాజశేఖర్, చిన్న మెంగు, వినోద్ కుమార్, మహేందరూ భీమేష్, రేవంత్ రావు రాజు తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన , ఫిబ్రవరి 14 : ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. రెబ్బెన మండల కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టులను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. నాయకులు రాచకొండ రమేష్, స్వామి, దేవాజీ, లాలూ, నర్సయ్య, సునీల్ తదితరులు ఉన్నారు.

## నేడు సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

లింగాపూర్,ఫిబ్రవరి 14:మండలకేంద్రంలో గురువారం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బంజారా సేవాసంఘం మండల నాయకులు కిరణ్ నాయక్, శివలాల్ నాయక్ కోరారు. సేవాలాల్ విగ్రహం వద్ద అన్నీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సెలవు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## ఈజీఎస్ పనులు ప్రారంభం

దహెగాం, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలో బుధవారం ఎన్ ఆర్ ఈ జీఎస్ నిధులతో చేపట్టే పలు సీసీ రోడ్డ పనులను ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి పులగం నారాయణ ఇంటి వరకు, ఎల్లమ్మ టెంపుల్ నుంచి గాదె వెంకన్న ఇంటి వరకు సీసీ రోడ్లతో పాటు లగ్గామ క్రాస్ నుంచి పోచమ్మ టెంపుల్ వరకు డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజేశ్వర్ గౌడ్, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, నాయకులు ఎల్కరి బాబాజీ, తోట చందు, చప్పిడి సంజీవ్, రాపర్తి రాజు, సామెర మల్లేశ్, రాపర్తి ప్రదీప్, పడాల సురేశ్, పుప్పాల లక్ష్మీనారాయణ, దబ్బెటి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : అక్షరాభ్యాసంలో పాల్గొన్న తల్లిదండ్రులు



రెబ్బెన : అక్షరాభ్యాసం చేస్తున్న తల్లిదండ్రులు

# ఊరూరా వసంత పంచమి వేడుకలు

- పాఠశాలల్లోసామూహిక అక్షరాభ్యాసాలు
- హోమాలు.. ప్రత్యేక పూజలు



కాగజ్‌నగర్ : పూజలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 14 : జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పండితుడు జంబోజు తిరుపతి ఆధ్వర్యంలో సరస్వతీ హోమం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు.అనంతరం బాసర ఆలయం నుంచి వచ్చిన 50 మంది చిన్నారులకు తిలకందిద్ది అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ కార్యదర్శి కొద్యపాక వేణుగోపాల్, సహ కార్యదర్శి బోగ మధూకర్, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు ఉన్నారు.

**ఆటాపాటలతో విద్యనందించాలి**

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 14 : అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఆటాపాటలతో కూడిన విద్యనందించాలని పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీ ణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎల్కపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ముందు గా సరస్వతీ దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులతో ఓంకారాన్ని దిద్దించారు. జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను ఆకట్టుకునేలా దృశ్యాలను ఏర్పాటు చేయాలని, అప్పుడే విద్యార్థులు రావడానికి ఇష్టపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హసీనా, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

**ఎస్వీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో**

రెబ్బెన, ఫిబ్రవరి 14 : మండలంలోని ఎస్వీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం సరస్వతీ దేవీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు సిరుపురం గురువయ్య సరస్వతీ పూజ నిర్వహించారు..

**శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో**

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 14: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ద్వారకా నగర్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యా స కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ అనిత పాల్గొని సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల పూ ర్వ విద్యార్థి కలర్ ప్రింటర్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొండూరి రాజయ్య, భారతి, రంగస్వామి, సమితి అధ్యక్షులు డాక్టర్ దామోదర్, మాతృ మండలి సభ్యులు, పూర్వ విద్యార్థులు, పోషకులు, సమాజ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోలు, తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



కెరమెరి : ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న కృష్ణారావు



సిర్పూర్(యు) ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్..



తిర్యాణి ఎంపీడీవోగా వేముల మల్లేశ్..

కెరమెరి, ఫిబ్రవరి 14 : కెరమెరి ఎంపీడీవోగా కృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవోగా పని చేసిన మహేందర్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేసిన ఎంపీడీవో ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయితో పాటు కార్యాలయ సిబ్బంది శాలువాతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

**దహెగాం, ఫిబ్రవరి 14 :** దహెగాం ఎంపీడీవోగా రాజేందర్ బుధవారం బాధ్యతలు చేట్టారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా బెల్లంపల్లి ఎంపీడీవోగా పని చేస్తున్న రాజేందర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

**సిర్పూర్(యు) ఫిబ్రవరి 14 :** సిర్పూర్(యు) ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ మంచిర్యాలకు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో మందమర్రిలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు.

**తిర్యాణి,ఫిబ్రవరి 14 :** తిర్యాణి ఎంపీడీవోగా వేముల మల్లేశ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన సత్యనారాయణ సింగ్ మంచిర్యాల జిల్లాకు బదిలీ కావడంతో దండేపల్లి ఎంపీడీవోగా పని చేసిన మల్లేశ్ తిర్యాణి ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాల సిబ్బంది ఉన్నారు.

**రెబ్బెనా, ఫిబ్రవరి 14:** రెబ్బెన తహసీల్దార్‌గా జ్యోత్స్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో రెబ్బెన తహసీల్దార్ సమీర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జ్యోత్స్న నియమితులయ్యారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

### మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు

**ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 14:** ఆసిఫాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ భుజాంగ్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారీలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

# పుల్వామా అమరులకు నివాళి



కాగజ్‌నగర్ : విజేత హాస్పిటల్‌లో రక్తదానం చేస్తున్న యువకుడు

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, ఫిబ్రవరి 14: పుల్వామా అమరవీరులను స్మరించుకుంటూ కాగజ్‌నగర్ పట్టణంలో బుధవారం పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో వీర జవాన్లకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు కలికోట రమణయ్య, ఎల్లాగౌడ్, ఏఎస్ఆర్ మూర్తి, నాగేశ్వరరావు, వహాబ్, దేవయ్య, తూడూరి ప్రకాశ్ పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరం..**

కాగజ్‌నగర్ పట్టణంలోని విజేత హాస్పిటల్‌లో ఇండియన్ మోక్షిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ విద్యాసాగర్ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఇండియన్ ఆర్మీ ఎక్స్ కెప్టెన్ నయీమ్, శివ, ఎక్స్ ఆర్మీ టీం, ఉపాధ్యాయులు, అనేక సంఘాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్పీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

బెజ్జూర్, ఫిబ్రవరి 14 : తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడంపై బుధవారం మండల బీఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేవెళ్ల నియోజకవర్గంలోని దళిత క్రైస్తవ సోదరులు ఆర్ఎస్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ గుండాలు దాడిచేసిన సందర్భంగా వారిని పరామర్శించడానికి వెళ్లిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. దాడి చేసిన వారిని వదిలి పెట్టి పరా మర్శించడానికి వెళ్లిన వారిని అరెస్టు చేయడం ఎంతవ రకు సమంజసమని ప్రశ్నించారు. ప్రవీణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు చిప్పకుర్తి దేవాజీ, తుమ్మిడె అశోక్, ఖాజా మొయినుద్దీన్, సల్మాన్ ఖాన్, సారయ్య, రాజలింగు, షణ్ముక తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేశ్

## విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 14 : వన్యప్రాణుల కోసం పంటపొలాలు, అటవీ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ హెచ్చరించారు. బుధవారం మండలం లోని చుంచుపల్లి గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగలు అమర్చడం వల్ల జంతువులతో పాటు మనషులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారని, ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలప్పుడే గుర్తొచ్చామా?

- మేం కష్టపడితేనే కదా మీరు గెలిచింది..
- మాకు ఏం న్యాయం చేశారని ఆగ్రహం
- ఎంపీ సోయం బాపురావ్‌ను నిలదీసిన కార్యకర్తలు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 14 : పట్టణంలో నిర్వహించిన బీజేపీ పార్లమెంట్ ఎన్నికల సమావేశం బుధవారం గరంగరంగా సాగింది. పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించగా.. పలువురు నాయకులు, సీనియర్ కార్యకర్తలు ఎంపీ సోయం బాపురావును నిలదీశారు. ఎంపీ మాట్లాడుతుండగా పార్టీలో ఏండ్లుగా పని చేస్తున్నా తమకు గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మీరు గెలిచిన తర్వాత మమ్ముల్ని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఎన్నికలు వస్తుండడంతో సమావేశా లు పెట్టడం ఎంత వరకు సమంజసమని లేచి నిలదీశారు. కింది స్థాయిలో మేం కష్టపడితేనే గదా.. మీరు గెలిచింద్రు. మాకు ఎం న్యాయం చేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఒక నాయకుడు తెలిపాడు. ఇక నుంచి ఇలా చేస్తే మేం ఏం పని చేస్తాం.. అంటూ గరం అయినట్లు చెప్పారు. ఎంపీ కలుగజేసుకుని తప్పకుండా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి : పీవో

నార్నూర్, ఫిబ్రవరి 14 : నార్నూర్ మండల పరిధిలోని ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అభివృద్ధికి కసరత్తు చేయాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయా మండల శాఖ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. నీతి ఆయోగ్‌లో నార్నూర్ మండలం ఎంపికైన నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పల్లె ప్రకృతి వనంతోపాటు సామాజిక ఆరోగ్య కేంద్రం, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను సందర్శించారు. ఆమె వెంట ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్, ఏటీడీవో క్రాంతికుమార్, ఎంపీడీవో జవహర్ లాల్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న అధికారులు, నాయకులు

బెజ్జూర్, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఎంపీడీవో మాధవి ముఖ్య అతిథులుగా హాజరై ఎస్ఐ విక్రమ్, ఎంపీటీసీ పర్వీన్ సుల్తానాతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీవో రమేశ్ రెడ్డి, కమిటీ గౌరవ అధ్యక్షుడు డిగంబర్, అధ్యక్షుడు దుర్గం శంకర్, ఉపాధ్యక్షులు సామల తిరుపతి, కొండగుర్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీ, కార్యదర్శులు కొండా రాంప్రసాద్, చిప్పకుర్తి దేవాజీ, కోశాధికారి తిరుపతి, సలహాదారుడు జావీద్ అలీ, నాయకులు రాచకొండ శ్రీవర్ధన్, వసీఉల్లాఖాన్, పెంటయ్య, తులసీరం, శ్రీశైలం పాల్గొన్నారు.

## మరమ్మతులు చేసి.. పునరుద్ధరించి..

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 14 : మండలంలోని పోతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గుంట్లపేట్‌లో మిషన్ భగీరథ పైప్ లీకేజీ అవుతుండగా బుధవారం మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు పంచాయతీ సెక్రటరీ రాకేశ్ తెలిపారు. మాజీ సర్పంచ్ చంద్రమౌళి ఉన్నారు.

## సమ్మక్కకు మొక్కులు



రెబ్బెనలో బంగారం తూకం వేయించుకున్న వ్యక్తి

రెబ్బెన/చింతలమానేపల్లి, ఫిబ్రవరి 14: మండలంలోని గ్రామాల్లో బుధవారం సమ్మక్కల సందడి కనిపించింది. గ్రామాల్లో కిరాణా షాపుల వద్ద భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించుకొని ముక్కులు చెల్లించుకున్నారు. చింతలమానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామ అటవీ ప్రాంతంలో వెలసిన సమ్మక్క–సారక్క గద్దెల వద్ద గ్రామస్తులు బుధవారం ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. ఈ బోనాలు వీక్షించేందుకు సమీప గ్రామాల ప్రజలు అధికంగా రావడంతో ఆ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శివ సత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి.

## ఇందిరా నగర్ ఆలయంలో పూజలు

రెబ్బెన ఫిబ్రవరి 14: మండలంలోని ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో కొలువైన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు దేవర వినోద్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు దీవెనలు అందించారు.

## ఇంటర్ విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



విద్యార్థులతో మాట్లాడుతన్న ఎస్ విక్రమ్

బెజ్జూర్, ఫిబ్రవరి 14 : ఇంటర్ విద్యార్థులు లక్ష్యంతో చదవాలని ఎస్ఐ విక్రమ్ అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో అసలైన మలుపు తిరిగే స్టేజీ ఇంటర్ అని చెప్పారు. ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణత దిశగా విద్యార్థులు కృషిచేయాలని సూచించారు. అధ్యాపకులు సిలబస్ పూర్తి చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## కేశవనాథ స్వామి గ్రంథాలయం ప్రారంభం



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం లక్ష్మణ్ రావు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ , ఫిబ్రవరి 14: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో కేశవనాథ స్వామి గ్రంథాలయాన్ని సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మనోజ్ అధ్యక్షతన రిటైర్డ్ హెచ్‌ఎం వారణాసి లక్ష్మణ్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నిమ్మకంటి సుగుణకర్ రావ్, అభయ్ ఆచార్య, ప్రదీప్, గోపాల్, వినోద్, పద్మాకర్, అశోక్, నరేష్, అశోక్, తిరుమల్ రావు, శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## అనుమతి తప్పనిసరి



కౌటాల: లైసెన్స్ రసీదులను అందజేస్తున్న కార్యదర్శి సాయి కృష్ణ

కౌటాల, ఫిబ్రవరి 14: కౌటాల గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని రకాల వ్యాపారులు తప్పనిసరిగా పంచాయతీ అనుమతి, లైసెన్స్ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సుబ్బ సాయికృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అన్ని రకాల వ్యాపారులకు లైసెన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. అనుమతి లేని, లైసెన్స్‌లు లేని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జడ్పీ సీఈవో బాధ్యతల స్వీకరణ

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 14 : నిర్మల్ జడ్పీ సీఈవోగా బుధవారం గోవింద్ బాధ్యతలను స్వీకరించారు. జడ్పీ కార్యాలయంలో విధుల్లో చేరిన ఆయనకు ఉద్యోగులు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శంకర్, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.